
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 13 మార్చ్ 2024

## కట్టుదిట్టంగా... రాబోయే
# పార్లమెంట్ ఎన్నికలు..!

- ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హౌస్ ఆఫ్ పార్లమెంట్ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి .ఆర్. ఓ పద్మశ్రీ మెదక్ ఆర్ డి రమాదేవి,నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెదక్ ఎమ్మార్వో శ్రీనివాస్







నరసాపూర్ ఎమ్మార్వో కమలాద్రి లతో కలిసి మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

వివరాలు 2లో

## సామాజిక సేవలో పారగాన్
## పరిశ్రమ సేవలు ప్రశంసనీయం

– పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

బండలగూడలో రూ.కోటి 30 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనాల ప్రారంభం



వివరాలు 3లో

## కమ్ముకున్న...
# కాలుష్యం..?

ఫ్యాక్టరీ వదిలే కెమికల్‌తో గ్రౌండ్ వాటర్ కలుషితం
సమీప గ్రామ ప్రజల తీవ్ర ఇబ్బందులు



వివరాలు 5లో

# ఓటర్ టర్న్ ఔట్
## పెరిగేలా చర్యలు...

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

### : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హౌస్ ఆఫ్ పార్లమెంట్ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి డి .ఆర్. ఓ పద్మజారాణి, ఆర్ డి ఓ లు పాండు , రాజు, వసంత కుమారి, ఎన్నికల సంబంధిత అధికారులు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలని, 85 సంవత్సరాల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు.జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలను ఏర్పాటు కప్పుల నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను సకాలంలో తప్పులు లేకుండా నమోదు చేసి సమర్పించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో ప్రచారం కల్పించాలని అన్నారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకల్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల నూతన ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగులు ,మహిళలు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్లు, పి.వి.టి.జి (పర్టికులర్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్) సభ్యులందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు సూచించారు.

# పారిశుద్ధ్య కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

## డాక్టర్.పి పి వావాజీ, చైర్మన్, జాతీయ సఫయి ఖర్మచారి కమిషన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులందరికీ ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కోసం వెంటనే దరఖాస్తు చేయించాలని జాతీయ సఫయి ఖర్మచారి కమిషన్ డాక్టర్ పి పి వావాజీ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశ మందిరం లో కార్మికుల సమస్యల తెలుసుకోవడం కోసం జిల్లా స్థాయి అధికారులు, పారిశుద్ధ కార్మికులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశనీ లో ఆయన పాల్గొన్నారు జిల్లాలోని అర్హులైన కార్మికులందరికి పి ఎఫ్, ఇ ఎస్ ఐ అప్డేట్ చేయాలన్నారు. కోవిడ్ సమయంలో సేవలు అందించిన సఫయి ఖర్మ చారులను ఆయన అభినందించారు. అవుట్ సోర్సింగ్ ద్వారా సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సఫయి కర్మా చారుల కి వెంటనే ఐడెంటిటీ కార్డులను అందజేయాలన్నారు. మూడు నెలలుకు ఒక సారి ఖర్మచారులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. రిటైర్మెంట్ అయిన సఫయి ఖర్మచారులకు ఉద్యోగుల బెనిఫెట్స్ పూర్తిగా చెల్లించాలి అని అధికారులను ఆదేశించారు. సఫయి ఖర్మా చారుల కారుణ్య నియామకాలను పెండింగ్ లో ఉంచొద్దని అధికారులకు సూచించారుపారిశుద్ధ్య సివరేజ్ పనులు చేస్తూ ప్రమాదాలలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం అందించాలన్నారు. అట్రాసిటీ కేసుల వివరాలు కమిషన్కు వెంటనే అందించాలి అని ఆదేశించారు అట్రాసిటీ కేసులలో త్వరగా న్యాయం జరిగే జిల్లా చూడాలని ఆదేశించారు. సపోర్టింగ్ స్కీమ్ ల ద్వారా సఫయి ఖర్మచారులకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలన్నారు. టాయిలెట్ కాంట్రాక్టు లలో సఫయి ఖర్మచారుల కుటుంబాలకు ప్రాథ్యన్యత ఇవ్వాలి అని, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, గృహలక్ష్మి పథకలలో సఫాయి






కర్మఛారు ల కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమం లో సలహాదారుడు గిరేందర్నాథ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సాంఘీక సంక్షేమాధికారి రామాచారి , సంబంధిత జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లుపోలీస్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా... రాబోయే

# పార్లమెంట్ ఎన్నికలు..!

మొదటిపేజీ తరువాయి...

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలని, 85 సంవత్సరాల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు.జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలను ఏర్పాటు కప్పుల నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను సకాలంలో తప్పులు లేకుండా నమోదు చేసి సమర్పించాలని ఆయన అధికారులకు సూచించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని ప్రముఖులను గుర్తించి వారిచే ఓటు ప్రాముఖ్యత పై అవగాహన వీడియోలు రూపొందించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో ప్రచారం కల్పించాలని అన్నారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకల్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల నూతన ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగులు ,మహిళలు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్లు, పి.వి.టి.జి (పర్టికులర్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్) సభ్యులందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. పోలింగ్ కేంద్రాల లొకేషన్, పేరు మార్పుల పై అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని , ఓటర్ల సంఖ్య ప్రకారం అవసరమైన మేర అదనపు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు , ఆక్సిలరీ పరిధిలో ఓటు వేసే ఓటర్లకు ఆహ్వాన పత్రికలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ లో భాగంగా మరణించిన వ్యక్తుల , ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు.ఓటరు జాబితాలో వచ్చే మార్పుల పై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులు నెలవు మెదక్ జిల్లా అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఈనెల 9 మరియు 10 తేదీలలో మెదక్ జిల్లా రామయంపేట్ లో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో జిల్లా లోని ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ నుండి ఆరుగురు క్రీడాకారులు బంగారు, వెండి మరియు రజత పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా కలెక్టర్ వీరిని అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి మన జిల్లా పేరునుభారతదేశ పటంలో ముందు వరుసలో ఉంచాలని శిక్షకుడు యాదగిరికి సూచించారు.ఇదే నెల 20 నుండి 25 వరకు హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో వీరు పాల్గొనబోతున్నారని వివరించారు. బంగారు వెండి పతకాలు సాధించిన వారి వివరాలు తెలియజేశారు.16 సం. లోపు మాస్టార్ట్ విభాగంలో దిలీప్ బంగారు పతకం.16 సం. లోపు మాస్టార్ట్ విభాగంలో అనుజ్ఞ వెండి పతకం.14 సం.లోపు మాస్టార్ట్ విభాగంలో ప్రణయ్ బంగారు పతకం.14 సం.




లోపు మాస్టార్ట్ విభాగంలో అనిల్ తేజ్. వెండి పత కం.14 సం.లోపు ఇండివిజువల్ టైం ట్రయల్ విభాగంలో సిద్ధార్థ వెండి పతకం.14 సం.లోపు ఇండివిజువల్ టైం ట్రయల్ విభాగంలో హరీష్ రజత పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి నాగరాజు సిబ్బంది రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జనరల్ ఫండ్ వినియోగంపై కౌన్సిలర్ల ఆగ్రహం

- 18 నిమిషాలను ఆమోదించిన కౌన్సిల్
- జోగిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం

అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట మున్సిపాలిటీకి సంబంధించి 18 ఏజెండా అంశాలకు సంబంధించి మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.మంగళవారం జోగిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ జి.మల్లయ్య అధ్యక్షతన జరిగింది. పండగల నిర్వహణకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేయగా అదనంగా రూ.5 లక్షలు జనరల్ పండ్ నిధులు వినియోగించడంపై కౌన్సిలర్లు దుర్గేష్, నాగరాజులు ప్రశ్నించారు. పండగలను ఘనంగా నిర్వహించి, ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని,నిధుల వినియోగాన్ని తప్పుపట్టకూడదని కౌన్సిలర్ భవానీ నాగరత్నంగౌడ్ అన్నారు. పండగల నిర్వాహణపై తమకు ఎలాంటి అభ్యంతరంలేదని, కేవలం జనరల్ ఫండ్ను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించారని మాత్రమే సమావేశం దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. గతంలో కేవలం జనరల్ ఫండ్ను సిబ్బంది వేతనాలు, రిపేర్లకు మాత్రమే ఖర్చు పెట్టామని గుర్తు చేసారు. పట్టణంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, దోమల బెడద వల్ల రాత్రిపూట కంటి నిండా నిద్రకు దూరమవుతున్నట్లు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దోమల నివారణకు పవర్ఫుల్ మందు ఒకటి ఉందని, హైద్రాబాద్ నుంచి తెప్పించాలని కౌన్సిలర్ డి.శివశంకర్ అధికారులకు సూచించారు. దోమల నివారణకు నిధులు కెటాయిస్తున్నట్లు కమిషనర్ తిరుపతి తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్కుమార్, కౌన్సిలర్లు సురేందర్గౌడ్, దాకూరి శంకర్, రేఖా ప్రవీణ్, రంగ సురేష్, భవానీ, చందర్నాయక్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

▶▶ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ▶▶ సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈరవత్రి అనిల్ కుమార్ లకు ధన్యవాదాలు

▶▶ చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు, వరల్డ్ వీవర్స్ ఫోరం అధ్యక్షులు ▶▶ ఎర్రమాద వెంకన్న నేత

హైదరాబాద్, మేజర్ న్యూస్:పద్మశాలీల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు, వరల్డ్ వీవర్స్ ఫోరం అధ్యక్షులు ఎర్ర మాద వెంకన్న నేత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృాఎత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం మరియు అభివృాఎద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వృాఎత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృాఎద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 20 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ విప్ ఈరవత్రి కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## 14వ తేదిన మల్లేపల్లి ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా-జిల్లా ఉపాధి కల్పనాధికారి మైత్రిప్రియ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు హైదరాబాద్ నగరం మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కార్యాలయంనందు ఈనెల 14వ తేదిన ఉదయం 10.00 గంటలకు ప్రత్యేక జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మైత్రిప్రియ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మూడు కంపెనీలు పాల్గొంటున్నాయని,150 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి,ఇంటర్మీడియేట్, డిగ్రీ,బి.ఇ.డి., తదితర విద్యార్హతలు గల అభ్యర్థులు ఈనెల 14వ తేదిన ఉదయం 10.00 గంటలకు మల్లేపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంనందు తమ బయోడేటా,విద్యార్హతల సర్టిఫికేట్లతో జాబ్ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్‌ను లేదా ఫోన్ 8328428933 అనే నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



ముషీరాబాద్‌లో మాజీ ఎం పీ అంజన్ కుమార్ యాదవ్ చలివెంద్రాన్ని ప్రారంభించారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్‌లో చేర్చడం పట్ల హర్షం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మల్కాజ్‌గిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గుండా నిరంజన్...

▶▶ ఎన్నో ఏళ్ల కల నెరవేరడం పట్ల మున్నూరు కాపు సంఘం సంతోషం...

▶▶ అన్ని కుల సంఘాలకు సమన్యాయం... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పట్ల మల్కాజిగిరి మున్నూరు కావు సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల కల మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం అని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ కళ నెరవేర లేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేరుస్తున్నారని ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కావు సంఘ ప్రజలకు ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు తప్పకుండా సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలిపారు. మున్నూరు కావు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.

## కవ్వగూడ మాజీ సర్పంచ్ రాజేందర్ చొరవతో రోడ్ల మరమత్తులు

శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 12) : శంషాబాద్ మండల పరిధిలోని కవ్వ గూడ గ్రామంలో గ్రామానికి వెళ్లే దారి పూరక్తిగా ద్వంసమౌడంతో ప్రయానికులకు నిత్యం ఇబ్బందులు ఎదు కుం టున్నారు అధికారులకు విన్నవించిన స్పందించక పోవడంతో కవ్వగూడ మాజీ సర్పంచ్ మెట్టు రాజేందర్ స్పందించి మరమత్తులకు చర్యలు చేపట్టారు. ఈ పనులను మాజీ వార్డు సభ్యులు దేవేందర్ దగ్గరుండి పర్యవేక్షిస్తు పనులు చేపడుతున్నారు. ఇందుకు కవ్వ గూడ ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేవారు.



# విద్యార్థులకు ఇంగ్లీషులో శిక్షణ తరగతులు

-విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదవాలి -తద్వారా భావి భారత పౌరులు అవుతారు -మోటివేషనల్ స్పీకర్ రాము




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆధ్వర్యంలో పల్లవి మోడల్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ ఆంగ్లంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 1500 మంది పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రాము మాస్టర్ జ్ఞాన ధర్మ ఉస్మానియా ఫౌండేషన్ చైర్మన్ లు విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. పిల్లలు చక్కగా చదువుకొని అన్ని రంగాలలో ముందుండాలని మంచి నడవడిక కలిగి ఉండాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అనేక ఉదాహరణలతో వివరించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ సురభి రవీందర్ రావు, అధ్యక్షులు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యాద నరేందర్, కోశాధికారి చింతల వెంకట స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కరస్పాండెంట్స్ జగన్, రమణ వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): గ్రామ అభివృద్దిలో పార్టీలకతీతంగా భాగస్వామ్యం కావాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును ఎంపీపీ మంద జ్యోతిపాండు, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉండెల బాబురావు, ఎకుల మల్లేష్, గుయ్యని సామయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతికి కొత్త మార్గం

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి12) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయ డానికి అవినీతికి కొత్త మార్గం ఎంచుకున్నాడని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం అనంతరం మండల పరిధిలో నక్కర్త మేడిపల్లి లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు స్టడీ సర్కిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం 2017 ను సవరణ చేసి 2018లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి. ఎలక్షన్ కమిషన్ లెక్కల ప్రకారం 2018 నుండి ఇప్పటివరకు 30 విడతల్లో 28 వేల ఎన్నికల బాండ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () విక్రయించి.. వాటి విలువ సుమారు 16 వేల కోట్ల పైన నే ఉంటుందని తెలిపారు. అందులో బిజెపి పార్టీ కి 10122 కోట్ల రూపాయలు దండు కుందని ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. బ్యాంకు కార్యకలాపాలన్నింటిని డిజిటలైజ్ చేసి ఎన్నికల బాండ్ల వివరాలను సుప్రీంకోర్టు మూడు వారాల గడువు ఇచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను పొందుపరిచి నేటికీ ఇవ్వలేకపోవటం ఆయన తప్పు పట్టారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ఒత్తిళ్ళ కారణంగానే జూన్ 30 వరకు గడువు కోరిందని. ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయా లని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల య ాద య ్య,బోడ సామేల్, జగదీష్,జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి, నర్సింహా,జగన్, కిషన్, రవికుమార్,ఈ, నర్సింహా, శ్యాం సుందర్, గోరింకల నర్సింహ, పెరుమండ్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్,ఎ, జంగయ్య,యం.జే, వినోద్ కుమార్, మల్లేష్,ఫిరాటి వెంకటయ్య, పెద్దయ్య, కావలి జగన్, లాజర్. తదితరులు పాల్గొన్నారు.



## రూ.10 లక్షలతో సింగీతం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామ పంచాయతీ గ్రామంలో సోమవారం నాడు 10 లక్షల ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ ప్రభాకర్ ప్రారంభించారు కాగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సోమవారం నాడు సింగం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రూ.25 లక్షలతో పింప్పడ్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పింప్పడ్ పల్లి. గ్రామ పంచాయతీ గ్రామంలో మంగళవారం నాడు 25 లక్షలతో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో మంజూరు అయినా సీసీ రోడ్డు పనులను ఎస్సీ కాలనీలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు కాగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెయడం జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం రాయికోడ్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అంజి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేద్దామని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారి అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఏ అభ్యర్థిని పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ప్రకటిస్తారో వారి కోసం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రతి ఓటరుకు వివరించాలని బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రాయికోడ్ మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ కోరారు.



## రంగనాయక సాగర్ ప్రాజెక్టులోకి నీటిని వెంటనే నింపాలి

–అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించాలి
–ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:వేసవికాలం కావడంతో భూగర్భ జలాల శాతం తగ్గి బోర్లు, బావులలో నీటిమట్టం తగ్గి పంట పొలాలు ఎండిపోతున్నాయని,వెంటనే రంగనాయక సాగర్ ప్రాజెక్టులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా మండలంలోని చెరువులు,కుంటలు నింపాలని రాష్ట ప్రభుత్వాన్ని రూరల్ ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు కోరారు. మంగళవారం రూరల్ మండలం సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం ద్వారా అందించే ఉచిత విద్యుత్ గ్యాస్ సిలిండర్ సబ్సిడీలు అర్హులైన ప్రజలకు అందడం లేదన్నారు. తెల్ల రేషన్ కార్డ్ లేని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు



పొందలేకపోతున్నారని వెంటనే అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని తీర్మానించారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

బండ చర్లపల్లి రావు రుకుల గ్రామాలలో తాగునీటి సమస్య ఉన్నట్లు ఆ గ్రామాల ప్రత్యేక అధికారులు తెలిపారు. ప్రజలందరికీ సమాన నీటి పంపిణీ జరగడం లేదన్నారు. సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండలంలో పలుచోట్ల అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు పోల్స్ ఇవ్వాలని పలువురు ఎంపీటీసీ సభ్యులు కోరారు. సరిపడా బస్సులు లేనందున మండలంలోని అన్ని గ్రామాలకు బస్సులు నడపలేకపోతున్నామని ఆర్టీసీ అధికారి సూచించారు. చిన్న గుండెవెల్లి మీదుగా దుబ్బాకకు బస్సును ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శి రమాదేవి కోరగా త్వరలో ప్రారంభిస్తామని ఆర్టీసీ అధికారి వెల్లడించారు. చింతమడక, దోర్నాల అటవీ ప్రాంతంలో జంతువులకు నీటి సౌకర్యం కల్పించాలని ఎంపీపీ ఉపాధ్యక్షులు యాదగిరి కోరగా సంబంధిత శాఖ అధికారులు పనులు ప్రారంభించామని త్వరలోనే నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ చందన మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 15 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పశువులు కలిగిన రైతులందరూ ఈ సౌకర్యాన్ని చదివినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కొనసాగుతుందని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని పుల్లూరు, నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు కోరారు.

ఎంపీడీవో సమ్మిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కుల వృత్తిదారులకు రూపాయలు 15 వేల విలువ గలిగిన పనిముట్ల కిట్టు అందిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని విశ్వకర్మ వృత్తిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవసరమైతే వారికి లక్ష నుంచి రెండు లక్షల వరకు బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అందించే గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు కరెంట్ బిల్లు గ్యాస్ బిల్లు సంబంధించిన సమస్యలు ఉంటే నేరుగా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి మండల వ్యాప్తంగా 97% పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు.

### అధికారుల గైరాజారు

మండల సర్వసభ్య సమావేశానికి ప్రత్యేక అధికారులు కొంత మంది గైరాజరయ్యారు. మండలం జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ కు మండల సమావేశానికి సంబంధించి సమాచారం లేదని ఆయన వాపోయారు. ఎంపిడిఓ సమన్వయ లోపంతో సమాచారం కొరబడిందని తెలుస్తోంది.

### మహిళా దినోత్సవం

సిద్దిపేట రూరల్ మండల పరిషత్ కార్యాలయం తో పాటు వివిధ శాఖలలో పని చేస్తున్న అధికారులను మహిళ ప్రజా ప్రతినిధులను మహిళా దినోత్సవం పురస్కరించుకొని సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండాలని కోరారు మహిళల భాగస్వామ్యం ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.


## అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ అనుమానాస్పదంగా గుర్తు తెలియని మృతదేహం లభ్యం మండలంలోని నల్లంపల్లి గ్రామ శివారులో మోటికే ఆనంద్ పంట పొలంలో సోమవారం నాడు అనుమానస్పదంగా గుర్తు తెలియని స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైందని స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు సుమారుగా వయసు 50 నుండి 60 వరకు ఉండవచ్చని భావిస్తున్నారు మృతుడికి వైట్ కలర్ షర్టు పంచ బట్టతల వైట్ కలర్ గడ్డం ఉందని తెలిపారు ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయితే లేదా ఎవరైనా గుర్తు పడితే 8712656770 ఈనెంబర్ కు సంప్రదించాలి అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



# ప్రజా పాలన దరఖాస్తులు మాయం

- అన్ లైన్ లో నమోదు చేయని ప్రైవేటు నిర్వాహకులు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో
- లబ్ధిదారులకు అందని సంక్షేమ ఫలాలు





అల్లాదుర్గం, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన దరఖాస్తులు మాయం అవుతున్నాయి. లబ్ధిదారుల వివరాలను ప్రైవేటు వ్యక్తులు అన్ లైన్ లో నమోదు చేయకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరం కావాల్సి వస్తోంది. అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొంత మంది ప్రజా పాలన దరఖాస్తులు పూర్తిగా మాయం అయినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వాటిని పభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆన్లైన్లో నమోదు చేసి లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల నీరు గారి పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసి సంక్షేమ పథకాల కోసం గంపెడు ఆశతో ఎదురుచూసిన వారికి అధికారుల అలసత్వం వలన చివరికి నిరాశే మిగిలిపోయింది. ఈ నెలలో రెండు వందల యూనిట్స్ లోపు కరెంట్ బిల్లు వాడిన వారికి జీరో బిల్లు రావాల్సి ఉంది. కానీ కొంత మంది లబ్ధిదారులకు యధావిధిగా బిల్లు రావడంతో విస్మయానికి గురై ఆరా తీయగా అసలు తమ దరఖాస్తు ఫారాన్ని ఆన్లైన్లో నమోదు చేయనందు వలన తమకు జీరో బిల్లు రాలేదని లబ్ధిదారులు వాపోయారు. గత పాలకుల పాలన లో పనిచేసిన అధికారి కాబట్టి ఇంకా అదే నిద్రమత్తులో వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయాన్ని ఎంపీడీవో కి వివరణ కోరగా ఎక్కడ పొరపాటు జరిగిందో వెతికే పనిలో ఉన్నామని ఎంపీడీవో శంకర్ తెలుపడం గమనార్హం.

# రెండు లక్షలు రుణమాఫీ ఇచ్చినంకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలి



తూప్రాన్ ; మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం వెంకటాయపల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని హిందూ ధర్మం కోసం ధర్మాన్ని కాపాడిన మహనీయుడు చత్రపతి శివాజీ అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పేర్కొన్నారు, తూప్రాన్ మండలం వెంకటాయపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు ధర్మంగా పరిపాలించిన చక్రవర్తి శివాజీ ఒక్కడే అని అన్నారు మాట్లాడుతూ ధర్మాన్ని మనమే కాపాడుకోవాలని ధర్మాన్ని కాపాడుకోవడానికి యువత నడుం బిగించాలని అన్నారు , మండలంలోని వెంకటయ్య పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ మంత్రి హరీష్ రావు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు, ఇచ్చిన హామీల నెరవేర్చకపోతే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 2 వేలు పించిని 4 వేలకు ఇస్తాను చెప్పిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 రోజులలో అమలు చేస్తాను చెప్పిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని వంద రోజులకు ఆరు రోజుల గడువు ఉన్నదని ఆరు రోజుల తర్వాత ఎక్కడ కనిపించిన రైతులు మహిళలు అడ్డుకుంటారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తిరిగి కాంగ్రెస్ పార్టీని బొంద పెడతారని ఆయన పేర్కొన్నారు ఈ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రతాప్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, లంబ వెంకటమ్మ, రమేష్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి సంతోష్ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు చక్రవర్తి, టౌన్ పార్టీ అధ్యక్షుడు సతీష్ చారి, యూత్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు,

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం



జహీరాబాద్, మేజర్ న్యూస్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎ సాయి చరణ్ భాద్యతలు స్వీకరించారు. మాజీ మంత్రి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్ ముఖ్యథితీగా హజరై వ్యవసాయ పాలక మండలి సభ్యులచే వ్యవసాయ శాఖ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ ఫథకాలను అర్హులైన ప్రతి రైతులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీ గజమాలతో చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తిరుపతి రెడ్డి, డైరెక్టర్లుగా నరేష్ గౌడ్, కిషన్ రాథోడ్, వంశీ రాజ్, సుజాత, జాఫర్, శేఖర్, అశోక్, అఖిల్ హహ్మద్,అష్యాద్ మియా, మల్లారెడ్డి, నర్సింహులు, శంకరప్ప పాటిల్, తదితరులు భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ లు, యంపిపి లు యంపిటిసి లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కమ్ముకున్న కాలుష్యం..?

**ఫ్యాక్టరీ వదిలే కెమకల్ తో గ్రౌండ్ వాటర్ కలుషితం సమీప గ్రామ ప్రజల తీవ్ర ఇబ్బందులు**




జహీరాబాద్ మేజర్ న్యూస్ : పిరమల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ వదిలే వ్యర్థ పదార్థాలతో వాతావరణంలో రోజు రోజుకు కాలుష్యం కమ్ముతుంది. కాలుష్యం గ్రౌండ్ వాటర్ లో కలుషితం కావడంతో సమీప గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత వారం రోజులుగా వార్త పత్రికల్లో కాలుష్యంపై ప్రచురణ కావడంతో జిల్లా పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు సోమవారం కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ లో ఉన్న పిరమిల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ వదిలే వ్యర్థాలతో పరిసర ప్రాంతంలో భోరు బావులలో కెమికల్ కలుషితం కావడంతో పరిశీలనకు నీటిని బాటిలల్లో తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు అరణ్యంలో ఉన్నట్లు నివశీస్తున్నారని, రోజు రోజుకు పిరమల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ చూట్టు పక్కల ప్రాంతంలో ఫ్యాక్టరీ వదిలే కెమికల్ కారణంగా గ్రౌండ్ వాటర్ పూర్తిగా కాలుష్య మైందని, రాత్రి సమయంలో పరిశ్రమ వదిలే వాయువు వలన గాలిలో వాయు కాలుష్యంగా మారి, కిడ్నీ, బిపి, షుగర్, కాలేయం, గుండె వ్యాధులతో ఈ ప్రాంత ప్రజలు రోగాల భారీన పడుతున్నారు. వ్యవసాయ పంట పోలాలు బీడుగా మారుతున్నాయని, ఈ విషయాన్ని పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకేళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ రైతు, దిగ్వాల్ గ్రామస్తులు గరుగు బాయి అశోక్ మాట్లాడుతూ పిరమల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ వదిలే కెమికల్ కలుషితం వలన ఈ ప్రాంత ప్రజలు తాగు నీటిలో ప్రతి బోట్టు బోట్టులో విషం చిమ్ముతుంది. ఈ విషం తాగడం వలన రోగాల భారీన పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. కాలుష్యంతో దిగ్వాల్ ప్రాంతం తాండవంగా కేరాఫ్ అడ్రెస్ గా నిలువడంతో ప్రాంత ప్రజలకు రానున్న రోజుల్లో కాలుష్యంతో ముప్పు ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాల నుండి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి, పిరమల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ ను మూసి వేయాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు వెంకటేశ్వరరావు, డాక్టర్ సంతోష్ కుమార్, ఎ. ఇ. శ్రావణ్ కుమార్, వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండ్ క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024 - 48 మంది మహిళలకు సత్కారం



హైదరాబాద్, 12 మార్చి 2024: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిలయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ, జిల్లా 320ఏ ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స 2024' వేడుకలను గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో నిర్వహించింది. ఇది ఐదో సీజన్. ఈ ఈవెంట్‌ను సెలబ్రేషన్ మేకర్స్ ఆర్గనైజ్ చేశారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మద్దతు ఇచ్చింది. ఈ వేడుకలలో నలభై ఎనిమిది మంది మహిళలను సత్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగాడాక్టర్ మీర్ నవాబ్ నాసిర్ అలీ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అవార్డుల కన్వీనర్, వ్యవస్థాపకుడు డాక్టర్ సౌరభ్ సురేఖ, సహ వ్యవస్థాపకురాలురూపా సురేఖ మాట్లాడుతూ గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ ఈ కాన్సెప్ట్‌పై ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అచీవర్స్, లీడర్స్ తో అద్భుతమైన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డుల కోసం 108 రంగాల నుంచి నామినేషన్లు ఆహ్వానించామని చెప్పారు. ఇది 5వ సంవత్సరంలో ఉందన్నారు. ఈ అవార్డులు 2020లో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి భారతదేశం మొత్తం పర్యటిస్తోందన్నారు. గ్రాండ్ క్వీన్స్ కోల్‌కతా,భువనేశ్వర్, పాట్నా, అజ్మీర్ ఎడిషన్‌లు ఈ నెలలోనే జరగనున్నా యన్నారు. ఈ అవార్డు బంగ్లాదేశ్, యూఏఈ, యూఎస్‌ఏ, సింగపూర్, బెల్జియం తదితర దేశాల నుంచి విజేత లను కలిగి ఉందన్నారు. గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ అనేది వర్కింగ్ ఉమెన్ ఫోరమ్ అన్నారు. వివిధ రంగాలు, వివిధ వయో సమూహంతో కూడిన్ నెట్వర్క్ అన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం, వృద్ధి చెందడం లక్ష్యమన్నారు. గ్రండ్ క్వీన్స్ మధ్య సహకారాన్ని పెంచడానికి గ్రాండ్ క్వీన్స్ కాన్ఫ్లూయెన్స్, గ్రాండ్ క్వీన్స్ టాలెంట్ వాక్, గ్రాండ్ హోమ్ చెఫ్ ఇండియా తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. చేనేతను ప్రోత్సహించడానికి డాక్టర్ సౌరభ్ సురేఖా 'చర్ఖా ఫౌండేషన్' భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది గ్రాండ్‌క్వీన్స్ చేనేత చీరలు ధరించారు. వీరంతా గ్రేస్‌ఫుల్ ర్యాంప్ వాక్ నిర్వహించారు. సారీ వాక్‌కు సెలబ్రిటీ ఫ్యాషన్ డైరెక్టర్ శ్రీకాంత్ గతాల కొరియోగ్రాఫ్ చేశారు. బ్యూటీ పార్ట్‌నర్‌గా ఆర్జే స్ప్లెండర్ బ్యూటీ అకాడమీ ఉంది. గ్రాండ్‌క్వీన్స్ కమ్యూనిటీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే 200 పైగా గ్రాండ్‌క్వీన్‌లను కలిగి ఉంది. వీరిలో తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్‌లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఈ తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్స్ 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్' అనే ప్రత్యేక టైటిల్ కోసం ఎంపిక ప్రక్రియ తర్వాత షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్'.. అనికా ఖరా, ఛాయా శర్మ, కృతిక శర్మ, ప్రవీణ్ నాయుడు తోట, డాక్టర్ సుధా జైన్,శిప్రా గాంధీ, డాక్టర్ తులసి కేబీ, పల్లవి వాలియా రాజ్, టీనా సిక్వేరా ఉన్నారు. 48 అవార్డు గ్రహీతల జాబితా క్రింద్ ఉంది. విజేతలు యంగ్‌స్టార్ నాలుగు కేటగిరీలుగా ఉన్నాయి. కెరీర్/పనిని ఇప్పుడే ప్రారంభించిన వారు 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, 25-35 సంవత్సరాల వయస్సు గల టార్చ్ బేరర్, వీరు డొమైన్‌లో కనీసం 3 నుంచి 7 సంవత్సరాలు ఉన్నవారు, నాయకులు 35 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉంటారు, వీరు డొమైన్‌లో కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు ఉన్నవారు, మైలురాళ్లను సాధించిన వారు. స్టాల్‌వార్ట్‌లు 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు, వీరు డొమైన్‌లో కనీసం 25 సంవత్సరాలు ఉన్నవారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి లయన్ హరినారాయణ్ భట్టాడ్, జిల్లా గవర్నర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ, లయన్ సీఏ ఎంకే పురోహిత్, లయన్స్ ఇంటర్నేషనల్ జీఎంటీ కోఆర్డినేటర్, ఎండీ 320, డాక్టర్ ప్రీతి రెడ్డి జీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, రెయిన్‌బో హాస్పిటల్, లయన్ సురేష్ జగ్నాని (జీఎల్టీ కోఆర్డినేటర్, 320ఏ), మోటివేషనల్ స్పీకర్ దర్పణ్ వాసుదేవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. యశ్వంత్ అగర్వాల్, డైరెక్టర్ - కాన్సెప్ట్ ఆంబియన్స్, డాక్టర్ ఎస్.రవీందర్, డాక్టర్ ఆశిష్ చౌహాన్, విశేష్ సిన్హా, వందనా షెటే, ఎంఎస్ ఆంచల్ అగర్వాల్, డాక్టర్ జియా హస్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాసారథి గుదిబండి వెంకట రెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్: 1942 ఏప్రిల్ 2న కుందేరు, కృష్ణాజిల్లాలో గుదిబండి వెంకటరెడ్డి జన్మించారు. 1962లో సర్వీస్ కమీషన్ ద్వారా సచివాలయంలో చేరి 38 సంవత్సరాలు వివిధ హోదాలలో పని చేసి 2000 ఏప్రిల్లో ప్రభుత్వ ఉప కార్యదర్శిగా రిటైర్ అయ్యారు. 31-4-1960 శ్రీమతి. భవానితో వివాహం అయ్యింది. ఈ సంవత్సరంలో వెంకటరెడ్డి సాంస్కృతిక రంగంలో ప్రవేశించి 60 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఎవరు దొంగ,పైడిరాజు, అలెగ్జాండర్,విశ్వనాథనాయకుడుతదితర నాటకాలలో తోట ఉద్యోగులతో నటించి, నటింపచేశారు. 42 మంది సహ ఉద్యోగులకు సచివాలయ నగర్లో ఇళ్ల స్థలాలు ఇప్పించారు. సచివాలయంలో పని చేస్తున్న ఇద్దరికీ కులాన్తర వివాహాలు జరిపించారు. 1995 నుండి 2009 వరకు ఆరాధన సంస్థకు అధ్యక్షులుగా వ్యవహరించారు. 2002లో జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ స్థాపించారు. జంట నగరాలలోనే కాకుండా విజయవాడ, గుంటూరు, ఏలూరు,రాజమండ్రి, నెల్లూరు, విశాఖపట్నం,సంగారెడ్డి పట్టణాలలో కూడా సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత 13 సంవత్సరాలుగా సాహితీ కిరణం మాసపత్రిక గౌరవ సంపాదన చేస్తున్నారు. వీరి కళాసేవను గుర్తించి కళా సారథి,కళావశిష్ఠ,కళాతేజ, కళామైత్రేయ బిరుదులతో సత్కారిం చారు. పలువురు కళాకారులను రంగస్థలానికి, టి.వి.రంగానికి పరిచయం చేశారు. వినూత్న విలక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ పెన్షన్ నుంచి కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్న మానవతావాది గుదిబండి. చక్కని భావకుడు, కళారాధకుడు,మృదుత్వం, లాలిత్యం కలగలిపి ఆప్తమిత్రుడు. 2011వ సంవత్సరం పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాల యం సాంస్కృతిక రంగానికి నూతనముగా ప్రవేశపెట్టిన కీర్తి పురస్కారం నిర్వాహకునిగా స్వీకరిం చారు. పద్మవిభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా అక్కినేని నాగేశ్వరరావు గారి జన్మదినోత్సవాన్ని 2004 సంవత్సరం నుండి వారు పరమపదించే వరకు, ప్రతీ యేటా స్వర్ణకంకణ ప్రదాన సత్కారాలతో కార్యక్రమం నిర్వహించారు అక్కినేని గారు పరమాపదించిన తరువాత ప్రతి సంవత్సరం సెప్టెంబర్లో 5 గురికి ఒక్కొక్కరికి 5000/-రూపాయల నగదు బహుమానం అందిస్తున్నారు.

# మహిళలు మానసిక ఆరోగ్యంపై మాట్లాడడం ప్రారంభించాలి, దాచుకోవడం తప్పు మానసిక వైద్య నిపుణులు

## మహిళలో మానసిక ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఆమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహిళలలో మానసిక ఆరోగ్య సమస్యలపై ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట అమీర్ పేట మెట్రో స్టేషన్ లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలలో నానాటికీ పెరుగుతున్న ఒత్తిడి తో పాటూ వారు తమ మానసిక ఆరోగ్య సమస్యను బయటకి చెప్పుకోవడానికి సంకోచపడే పరిస్థితులలో వారికి మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిపించడానికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ చేపట్టిన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెషన్స్, మానసిక ఆరోగ్యంపై అవగాహన కలపించే కరపత్రాల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నితిన్ కొండావురం, సైక్రియాటిస్టు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలపై మనసు విప్పి మాట్లాడడం ఎంతో అవసరమని అన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలలాగే మానసిక ఆరోగ్య సమస్యలు కూడా చికిత్సతో నయం అవుతాయని వీటి గురంచి మాట్లాడడం తప్పేమీ కాదని అవసరమైన సందర్భాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న పలు అపోహలను ప్రక్కన పెట్టి దాని గురించి మాట్లాడుకోవడం చేయాలని అన్నారు. ఒత్తిడితో పెరిగే మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. ఈ క్యాంపులో భాగంగా వైద్యులు షుమారు 40 మంది కి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. భవిష్యత్తులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ నిర్వహించే కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

# ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసమే కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజాక్షేత్రంలో ఉండి ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా వివిధ శుభాకార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# హెచ్ హెచ్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణ పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు



హైదరాబాద్, మార్చి 12, 2024: హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని మురికివాడల్లో ఉన్న పట్టణ పేదలకు ఉచితంగా ఆరోగ్య సంరక్షణ అందించారు. వందకు పైగా అర్బన్ మురికివాడలు, పదిహేడు గ్రామాల్లోని సుమారు ఎనిమిది లక్షల మంది పట్టణ పేదలకు ఈ సేవలు అందాయి. హైదరాబాద్ నగర జనాభాలో ముస్లిం మైనారిటీలు 43 శాతం ఉన్నారు. వీరిలో 60 శాతం మంది బలహీన వర్గాలకు చెందినవారు. ఎనిమిది లక్షల పేద రోగులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా హెచ్ హెచ్ ఎఫ్ ఇందులో 30 శాతాన్ని కవర్ చేసింది. ఈ లబ్ధిదారులు పేదరికం, అసమానతలను అంతం చేయడానికి యూఎన్ ద్వారా స్ట్రాటజిక్ డెవలప్‌మెంట్ గోల్స్ వ్యూహాత్మక అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీ) ఇది గణనీయంగా దోహదపడింది. రంజాన్ పురస్కరించుకొని హెచ్ హెచ్ ఎఫ్ వార్షిక నివేదికను తమిళనాడులోని ప్రముఖ ఇస్లామిక్ విశ్వవిద్యాలయం జామియా దారుస్సలాం ఊమరాబాద్ హెడ్ - డాక్టర్ అబ్దుల్లా జోలం మదానీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సంక్షేమానికి ఇస్లాం పెద్దపీట వేస్తోందన్నారు. మంచి పని చేస్తున్న ప్రజా సంఘాలు మతాలకు అతీతంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్‌కు చెందిన ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ హైదరాబాద్ వందల కోట్ల జకాత్ అందుకుంటుందన్నారు. కానీ అది ప్రజల జీవితాలను మార్చలేకపోతుందన్నారు. పేదలను పేదరికం నుంచి బయిటకు తీసుకురావడం లేదన్నారు. చిత్తశుద్ధితో పాటు పారదర్శకంగా చేసినప్పుడే ఛారిటీ ఒక మార్పును తీసుకు వస్తుందన్నారు. ఇంపాక్ట్ రీచ్ 2023 - 24- స్థూల రసీదులు/విరాళాలు రూ. 16.35 కోట్లు (2023-24)- సుమారు 7.94 లక్షల మంది లబ్ధిదారులు, ఉచిత ఆరోగ్య సంరక్షణ, ఇతర సంబంధిత సామాజిక సేవలను పొందారు (2023-24)- మా వివిధ ఉచిత సేవల ఖాతాలో లబ్ధిదారుల నికర పొదుపులు రూ. 66.22 కోట్లు (ఖర్చులు ఆదా చేయబడ్డాయి).- ఇప్పటి వరకు బలహీన వర్గాల పిల్లలకు 155 పీడియాట్రిక్ కార్డియాక్ సర్జరీలను స్పాన్సర్ చేశాం ఆసుపత్రుల్లో 22వే పేద రోగుల బిల్లులు పాక్షికంగా లేదా పూర్తిగా పరిష్కరించాం- 100 ప్లస్ అర్బన్ స్లమ్స్‌లో 12 ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ఐదు లక్షల మంది పేద రోగులకు సేవలు అందించింది- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 13 హెల్ప్ డెస్క్‌లు రెండు లక్షలకు పైగా పేద రోగులకు జీరో కాస్ట్ చికిత్సలను అందించాం- మా డయాలసిస్ సెంటర్ నుంచి 9500 ఉచిత డయాలసిస్ సెషన్లు జరిగాయి.- మహేశ్వరం మండలంలోని 11 గ్రామాలలో 17 వేల మందికి పైగా రోగులకు ఉచిత ప్రాథమిక చికిత్స అందించబడింది.- తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని 1.5 లక్షల మంది విద్యార్థులను కవర్ చేసే 204 పాఠశాలలకు రౌండ్ ది క్లాక్ ఆరోగ్య సేవలు అందించబడ్డాయి.- 17.5కే పోలీసులను కవర్ చేసే హైదరాబాద్ సిటీ పోలీసుల కోసం అతిపెద్ద దాని రకమైన హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లో ఒకటి నిర్వహించబడింది.




కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి రైల్వే టెర్మినల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి , దేవేందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, డి నాదం, కొమ్ము నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి ,రైల్వే అధికారులు శ్రీనివాస్ , స్టేషన్ మేనేజర్ దిలీప్ కుమార్, ఏకే సిన్హా, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు ఒక రోజు విహార యాత్ర

- మానసిక ఒత్తిడిని తగ్గించే దివ్యౌషధము
- రామచంద్రాపురం విశ్రాంత ఉద్యోగులు



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా పరిధిలోని రామచంద్రాపురం మండల శాఖ అసోసియేట్ అధ్యక్షుడు టి.నాగభూషణం అధ్వర్యంలో 40 మంది విశ్రాంత ఉద్యోగులు ఒక రోజు విహార యాత్రకు వెళ్లి యాదాద్రి లక్ష్మీ నర్సిహ్మాస్వామి దర్శనం చేసుకుని, మధ్యలో మానెపల్లీ హిల్స్ లోని స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల శాఖ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.రాములు పర్యవేక్షణ చేయగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. మండల శాఖ ఉపాధ్యక్షుడు విశ్వనాథ రావు, ఆర్థిక కార్యదర్శి జీ.బస్వరాజ్, ప్రచార కార్యదర్శి టి.ప్రతాప్ రెడ్డి లు సమన్వయం చేశారు. సుధీర్ఘ కాలం వివిధ రకాల ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులూ విశ్రాంత జీవితములో రకరకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఇలాంటి విహార యాత్రలు మానసిక ఒత్తిడిని తగ్గించే దివ్యౌషదముగా పనిచేస్తాయని ఈ లాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మండల కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి అభినందించారు. దైవ దర్శనం చేసుకొని, తమ తమ సమస్యలను చెప్పుకొని భక్తులు తమ మానసిక భారాన్ని దించుకుంటారని, స్నేహితులతో కలిసి ఒక రోజు గడపడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు. జీవితంలో ఎన్నో రకాల సమస్యలనూ, పరిస్థితులను ఎదుర్కున్న వ్యక్తులుగా ప్రస్తుత పరిస్థితులను కూడా ఆనందంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ప్రశాంతత, ఆరోగ్యాన్ని పెంచుతూ, ఆయుస్సును కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ శర్మ, చక్రపాణి, ఆర్.ప్రకాశ్, బి.వెంకటేశ్వర్లు, సుభాన్ రెడ్డి, సి.నాగేశ్వర్ రావు, జాగ్గారెడ్డి, మనోహర్, యాదయ్య, పోచయ్య, కిషన్, సి.హెచ్.విఠలచార్య, డి.అశోక్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం పదవ తరగతి విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎండీ. ముషరాత్ ,ఎంఈఓ గా రుచిత,డిఇఓగా లక్ష్మి, కలెక్టర్ గా భువనేశ్వరి,విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ తో పాటు ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మూఢవిశ్వాసాలు వీడనాడాలి

## కోహెడ ఎస్సై తిరుపతి



కోహెడ సూర్య మేజర్ న్యూస్ : సైన్స్ తో వ్యక్తిత్వ వికాసం విద్యార్థులు మూఢవిశ్వాసాలు వీడనాడాలని ఎస్సై తిరుపతి అన్నారు. సిద్దిపేట్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు కోహెడ మండల కేంద్రములోని తంగళ్ళపల్లి కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మంగళవారం విద్య అవశ్యకత - మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతి హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని. విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని అన్నారు. సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని. సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో పారగాన్ పరిశ్రమ సేవలు ప్రశంసనీయం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బండలగూడలో రూ.కోటి 30 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనాల ప్రారంభం



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : సామాజిక సేవలో పారగాన్ పరిశ్రమ సహకారం ప్రశంసనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ మార్ఫ్స్ కాలనీలో పారగాన్ పరిశ్రమ ఆర్థిక సహకారంతో ఒక కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అత్యంత నిరుపేదలు నివసించే మార్ఫ్స్ కాలనీలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆధునిక సౌకర్యాలతో భవనాలు నిర్మించడం పట్ల పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లలో పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. పాఠశాలలో గ్రంథాలయం పుస్తకాల కోసం సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బండలగూడ అధ్యక్షులు గోపాల్, పరిశ్రమ డైరెక్టర్ సిద్ధార్థ్, ప్రతినిధులు బీను, శ్రీజిత్, మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి జావిద్



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: యాసంగి పంటలను మండల వ్యవసాయ అధికారి జావిద్ మంగళవారం రేగోడు మండలం జగిర్యాల వ్యవసాయ క్షేత్రాలలో పరిశీలించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జొన్న పంటలో ఎక్కువగా ఈ సమయం లో మొవ్వ పురుగును గమనించడం జరిగిందని వీటి నివారణకు క్లోరంత్రానిలిప్రోల్ మందును ఎకరాకు 80 ఎం.ఎల్/200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని,వరి పంటలో కాండం తొలుచు పురుగు(మొవ్వ పురుగు)ఈ దశలో ఎక్కువగా ఆశిస్తుందని కావున దీని నివారణకు కార్టప్ హైడ్రా క్లోరైడ్ 4 జీ గుళికలు 8 కేజీ/ఎకరాకు లేదా కార్టప్ హైడ్రా క్లోరైడ్ 2 జి.ఆర్/లీటర్ వాటర్ మరియు 19:19:19 అనే రసాయన మందులను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినిత్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు .